
వెన్నెలలో ప్రేమసౌధం
నవల
నల్లా సాయి రెడ్డి

# వెన్నెల్లో ప్రేమసౌధం

## నవల

# ఓ నిముషం...నా మాటకోసం.

"యత్రనార్యంతు పూజ్యంతే రమంతే తత్రదేవత:"...ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో దేవతలు లక్కడ ఆనందంగా నివాసం ఉంటారనీ..మనుస్మృతి వాక్యం.భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు స్త్రీకి అత్యంత సమున్నత స్థానాన్ని కల్పించాయి.ప్రస్తుత పరిస్థితులు వేరయ్యాయి అని వేరుగా చెప్పనవసరం లేదు...నానాటికి స్త్రీ పట్టపగలు కూడా నిర్భయంగా తిరిగే స్థితి లేని పరిస్థితి చూస్తుంటే నమ్మలేని నిజం.ఈ పరినామం ఏ మాత్రం ఆశించదగినది కాదు.

సమాజం రూపొందుటలో ప్రతీ క్షణం స్త్రీ పాత్ర కీలకమైనది.ఓ మనిషి యొక్క వ్యక్తిత్వం రూపొందుటలో తొలిగురువు అమ్మ.యవ్వనంలో తోబుట్టువు మన సౌఖ్యాన్ని తనదిగా భావించి మన మంచికోసం ఆలోచించే శ్రేయోభిలాషి.తరువాతి దశలో జీవితభాగస్వామిగానూ...జీవితం చివరి క్షణంలో కూడా మన సకల ఆధరణతో చూడగలిగే కూతురుగానూ...ఇలా ప్రతీ క్షణం స్త్రీ పాత్ర కీలకంగా చేసుకొని ఉంటుంది.

"వెన్నెల్లో ప్రేమసౌధం"అనే నవలలో ప్రముఖంగా స్త్రీ యొక్క లావన్యత చిత్రణం మరియు సందర్భానుసారంగా స్త్రీ యొక్క ప్రేమానురాగాలు,వ్యక్తిత్వాన్ని వివరించే యత్నం చేశాను.భార్య- భర్తల మధ్య ఆకర్షణలు జీవనయాణంలో ఆటుపోట్లను తట్టుకునే విధంగా చేసేటువంటి తీరం లాంటిది.ఈ ముఖ్యఉద్దేశ్యంగానూ,సాంప్రదాయానుసారంగా జరగాల్సిన పెళ్ళి గురించి తెలియజేయ నేను చేసిన చిరు ప్రయత్నం.నవలను ఆసాంతం చదివి,మీ అభిప్రాయాలను తెలియజేస్తారు కదూ...!

కృతజ్ఞతలు...                    మీ

నల్లా సాయిరెడ్డి

## 1

“ఏం...బాబూ ప్రయాణం బాగా జరిగిందా?...రాఘవా ఎలా ఉన్నావురా?...”తనివి తీరా సంతోషాన్ని తాగేసి నలుగురిని సంతోషంగా పలకరించాలన్న మంచితనాన్ని మాటల్లో నింపుకున్న ధశరధ రామయ్య గారి పలకరింపుతోనే ప్రయాణంలో బడలిక తీరిపోయిందనిపించింది.

“అరేయ్...మల్లేషా...”దగ్గరకి పిలిచిన పనివాడితో ఏదో పురమాయించి,ఇక్కడ కూర్చోండనీ ముందే సిద్ధం చేసి ఉంచిన కుర్చీల వైపుకని చూపించాడు.పక్కా పల్లెటూరు...దారికి ఇరువైపులా కోనసీమ కొబ్బరి తోటలను చూసిన అనుభూతి కల్పిస్తుంటే,ఆ పక్కగా మంచు కురిసే సమయంలో పాలరాతి ప్రేమసౌధం తన అందాన్నంతా ఆరబోస్తున్నట్లు,ఒక దానికి మించి మరోటి తలదన్నే అందాలు తప్ప,ఏ సౌకర్యాలు కాదు కదా ఆధునికతకు ఆమడదూరంలో విసరేయబడి ఉన్నట్లు,కనీస అవసరాలకు కూడా కొరతే...అయినా,బిజీబిజీ జీవితం నుండి దూరంగా ప్రశాంతంగా జీవితంలో గుర్తుండిపోయే క్షణాలు.

“బాబూ...మన తోట నుండి తెప్పించినదే తాగండి..ప్రయాణబడలిక కాస్తా తీరినట్లు ఉంటుంది...తాగండి..”నా ఆలోచనలకు కళ్లెం వేస్తూ,ధశరధ రామయ్య గారి పలకరింపు..చిరునవ్వు తో పలకరింపుగా నవ్వి,కొబ్బరిబోండాం నీళ్లు తాగడం మొదలు పెట్టాను.“రాఘవా...ఇంకేంటీ...మీ పట్నం సంగతులు..?”జరీ అంచు కండువాను భుజం మీదినుండి కాస్తా పైకి తోస్తూ,నాన్న గారిని ఉద్దేశిస్తూ...మళ్లీ మిత్రులిద్దరూ మాటల్లో నిమగ్నమయ్యారు.వారిద్దరూ చిన్నతనం నుండి ప్రాణమిత్రులు.కాస్త సమయం చిక్కి ఎవరైనా స్నేహం గురించి వారిదగ్గర మాట్లాడారంటే...ఈ ధశరధ రామయ్య గారి పేరు చెప్పకుండా నాన్నను ఆపడం ఆ బ్రహ్మదేవుడికి కూడా సాధ్యమయ్యే పనికాదు.అందుకే పేర్లను కూడా కాసా మార్చేసి ధశరధ రామయ్య-రఘు రామయ్య కింద మార్చేసుకున్నారనీ నాన్న గారు చాలా సంధర్భాలయందు చెప్తూండేవారు.

అన్నట్లు చెప్పడం మరిచాను...నాన్న గారికి కాస్త సమయం చిక్కిందంటే చాలు,సిటి నుండి ఇక్కడికి వచ్చి రెండు-మూడు రోజులు గడిపివెళ్లేవాడు.చిన్నతనం నుండి నాన్నగారు పల్లె వాతావరణంలో పెరిగి ఉండడం వల్ల,సిటి కల్చర్ కీ అలవాటు పడలేనట్లు ఇబ్బంది పడుతుండేవాడు.ఆ వత్తిడి నుండి రిలాక్సవచ్చనీ అలా గడిపి వస్తూండే వారు.నన్ను ఏ రోజు రమ్మని బలవంత పెట్టలేదు..ఆ విషయానికొస్తే,నా ఇష్టానికి వ్యతిరేకంగా చేయమని

ఏ నాడూ ఇబ్బంది పెట్టి ఎరుగడు.కానీ మనసులో మాత్రం ఏ మూలో ఈ ప్రశాంతమైన పల్లెటూరు చూడాలన్న కోరిక మాత్రం ఉండేది.

ఈ సారి మాత్రం సంక్రాంతి సంబరాలకు అక్కడకు వెళ్ళి వచ్చిన నాన్న ముఖంలో ఎన్నో రెట్ల ఆనందాన్ని గమనించాను.‘‘ఇందూతో నీకు పెళ్ళి చేయాలని అనుకుంటున్నాను..”అని రాగానే విషయాన్ని చెప్పడంతో సరదాగా మాట్లాడేమో అనీ మరచిపోయి పనిలో పడ్డాను.అయినా ఈ సిటి కల్చర్‌లో ఆ “పల్లె బైతు”ఎలా రాగలదూ..?అనే ఆలోచనతో విషయాన్ని సీరియస్‌గా తీసుకోలేదు.కానీ...నాన్న ఈ రోజు కారెక్కించాక గానీ తెలియలేదు విషయం చాలా సీరియస్సేననీ...

“ ఏరా...మనవడా..ఏం చేస్తూన్నావు...?కళ్లజోడు ముక్కుమీది నుండి పైకితోస్తూ విచిత్రమైన నవ్వు నవ్వాడు తాతయ్య వయసున్న ఓ నవయువకుడు.“నమస్కారమండీ...”పెద్దవారనే గౌరవంతో నమస్కారం పెట్టి పక్కన కూర్చోండనీ చోటిచ్చాను...జ్ఞాపకాల నుండి ప్రస్తుతంలోకి వస్తూ...“ఓహో...సుందరీ...వీడు టీచరు..అదేనోయ్ స్కూల్లో పంతులుగా చేస్తున్నాడట...”పక్కనే కూర్చొమ్మని సైగచేసి చూపించాడు అర్ధాంగికేసి...మాట్లాడడమే తెలియనంత అమాయకంగా,పక్కనే కూర్చొని చూస్తూండిపోయింది మారు మాట్లాడకుండా.“సీతా...మనవాడు బడిపంతులట...”న్యూస్ ఛానల్‌న్యూస్ రీడర్‌లా అభినయిస్తూ...సెన్సేషనల్ న్యూస్‌లా పక్కన వెళ్తున్న అమ్మాయికేసి చూస్తూ అన్నాడు.లోకంలో లేనిదేదో తనే కనుగొన్న సైంటిస్ట్‌లా ఉత్సాహంతో ఉప్పొంగిపోతూ..‘‘కాదండీ...నేను...చెప్పాలనీ ప్రయత్నించడం,మళ్ళీ ఆయనే ఏదో ప్రశ్నించడం,నేను సమాధానం చెప్పేలోగానే,ఏదో సమాధానం తనే చెప్పుకోవడం...ఏమాటా వినడం లేదు.

“బాబూ...ఆయనకు చెప్పడానికే నేను వచ్చాను...ఆ బాబుగారు ఆఫీసులో పనిచేస్తారు.బడి పంతులు కాదు...ఇంటి కప్పు ఎగిరిపోయే రేంజ్‌లో చెప్పాడు మల్లేష్ తనలో ఉన్న శక్తినంతటినీ కూడదీసుకొని...అప్పటికిగానీ అర్ధం కాలేదు ఆ సుందరీ-సుందర్‌లు పే...ద్ద...సౌండ్ ఇంజనీర్‌లనీ...అంతకు ముందు నేను పడిన శ్రమనంతటినీ తలచుకొని మనసారా నవ్వుకున్నాను.ఇంత వయస్సు వచ్చే వరకూ అరమరికలు లేని ప్రేమానుబంధం పెళ్లితోనే సాధ్యం కాబోలు.సగలు సమస్యల...లోకంలో ఎడబాటెరుగని ప్రేమజంట.

“అక్కా...బావగారు చాలా బాగున్నారే...”వినిపించేందుకు తగినంత సౌండ్‌తో అల్లరిగా ఆటపట్టించే పట్టులంగాల్లో ఉన్న పిల్లల అల్లరి,వయసుతో నిమిత్తం లేకుండా ,సాలర్‌జంగ్

మ్యూజియంలో పురాతన వస్తువును చూసినట్లు చూసుకుంటూ కర్టన్ చాటు నుండి వెళ్ళడం...మధ్యమధ్యలో మల్లేష తెచ్చిన స్వీట్స్ తినలేకపోవడంతో,నా ముందొక స్వీట్ షాప్ తెరిచినట్లు తయారైంది.ఆ హడావిడంతా చూస్తున్న నాకు ఇందూని చూడాలన్న చిలిపి ఆలోచన కూడా మనసు పొరల్లో తొంగి చూస్తుంది.

నాట్యం చేస్తున్నభంగిమలో ఉన్న ఆ కర్టన్ ఊగిన ప్రతీసారీ కింది పక్కనున్న చెమ్కీ ఎంబ్రాయిడరీ అక్షరాలను నన్ను మరింతగా ఆకర్షిస్తున్నాయి.“ఇందూ...”మానసికంగా ఏదో అలజడి కలిగిస్తున్నాయి,ఉండి ఉండి కదులుతున్న తెరమాటున వచ్చిన ప్రతి సారీ ఏదో అలజడి,ఎదురు చూపులలో నిరాశను మిగులుస్తుంది.“ఔనండీ...మా వాడిక కావల్సినంత స్వేచ్ఛనిచ్చి పెంచాను.ఏ నాడు నేను ఇచ్చిన స్వతంత్ర్యాన్ని దుర్వినియోగం చేయలేదు...”మీసంపై చేయివేసి విచిత్రంగా దువ్వుతూ బయటకు వచ్చారు నాన్నగారు.చాలా ఆనందంగా ఉన్నప్పుడు నాన్నగారు ఆ విధంగా చేస్తూంటారు.“కృష్ణ కుమార్ గారు...నా క్లాస్‌మెట్,ఇప్పుడు ఈ ఊరి హైస్కూల్ హెడ్‌మాస్టర్‌గా చేస్తున్నారు.పరిచయం చేశారు నాన్నగారు నాకేసి చూస్తూ...

‘‘నమస్కారం సార్...’’చిరునవ్వుతో పలకరించాను.‘‘రాఘవా...అమ్మాయిని తీసుకురమ్మంటావా...? ధశరద రామయ్యగారు చిలిపిగా నవ్వుతూ నాన్నగారి పక్కన కూరొంచండిపోయారు.

“తెర వెనుక నెమ్మదిగా కదలిక..నాలో ఏదో దడ పుట్టించే ఆసక్తి,మరీమరీ ఊరిస్తున్నట్లు,ఉడికిస్తున్నట్లు కాలి పట్టెల శబ్ధం లయబద్ధంగా దగ్గరవుతున్నట్లు...ఈ కదలిక నాలో ఆసక్తిని పెంచడమే గానీ,విసుగు మాత్రం కలిగించలేకపోయింది.

ఎర్రని పాదం అంచులలో పారాణి రేఖలు దిద్దినట్లు...పసిమి ఛాయతో పట్టు అంచుతో ఉన్న ఆకుపచ్చరంగు చీరతో మరింత అందాన్ని తనలో చుట్టి పెట్టిన ఆ చీరకట్టు...మరింత గర్వంతో,సిగ్గుతో కిందకి వాలిన కనురెప్పలు మన్మథ ఛాపంతో,సిగ్గులు మొగ్గలు చేస్తూ...మల్లెలు కురిపించే సువాసనలతో,ఎర్రని పెదవులపై సన్నని వణుకుతో ముగ్ధ మనోహర రూపం అంటే ఇదేనేమో,బాపూ బొమ్మకి ప్రాణం పోసినట్లు...ఖజురహో శిల్పం కదిలి వచ్చినట్లు...చీరకట్టులోని అందాన్ని మొదటిసారి చూసిన ఆనందమో,ఆశ్చర్యమో తెలియని స్థితిలో...కలువరేకుల వంటి కనుల నా వంక బరువుగా ఎత్తి చూసినట్లు...
నా ఎద బరువును పెంచినట్లు...టీ చేతికందించి,లోపలికి వెళ్ళి పోయింది.

ఆ అందాల హంస కదిలి పోతుంటే...ఇప్పటి వరకు లేని అలజడి ఏదో జీవితంలో

ఆనందపు క్షణాలనూ,మధుర గడియలను మనసు తెరపై అవలీలగా చూపించి,నాకంటూ ఓ కొత్త ఆసక్తిని కలిగించాయి.ఓ వింతలోకంలో కదిలిపోతున్నట్లు...సవ్వడి కలిగించాయి.

2

"స్వస్తి శ్రీ చంద్రమాన సంవత్సరే... ధశరధ రామయ్య గారి ఏకైక పుత్రికకు, మహారాజ శ్రీ రఘు రామయ్య గారి కుమారుడు...పెద్దల చేత ముహూర్తం నిర్ణయించబడినది.కావున తామెల్లరూ విచ్చేయ ప్రార్ధన"...ముందే మాట్లాడుకున్న దక్షిణ తీసుకొని వెళ్లిపోయాడు పూజారి.తాంబూలాలు చేతులు మారిపోయాయి.పెళ్ళిచూపులు,నిశ్చితార్ధం ఒకే రోజు సాయంత్రానికి పూర్తయిపోయాయి.ఇవన్నీ ఫార్మాల్టి కోసమే,కానీ..ముందే వియ్యంకులిద్దరూ మ్యాచ్ ఫిక్సింగ్ చేసి అనుకున్న ప్రకారం జరిపించారనీ, ఆ క్షణమే అర్ధమైంది.కానీ,ఈ సారి మాత్రం నాన్న పై కోపం రాలేదు. చాలా ఆనందంగా కూడా ఉందంటే,ఆశ్చర్యమైన విషయం కాదు.సాయంత్రానికే నిశ్ఛితార్ధం పూర్తవుతూనే,బంధువులంతా ఇల్లు ఖాళీ చేసేప్రయత్నంలో ఉన్నారు.

"బాబు గారు...ఇక్కడ కూర్చోండి...మసాలా టీ తాగండి.అమ్మగారు పంపించారు". ఉదయం నుండి నా గురించి మంచిచెడ్డలు చూసుకుంటున్న మల్లేష్ కప్పు నిండా టీ తీసుకొచ్చి ముందుంచాడు.ఆ టీ ఘుమఘుమలు మరింత పెరిగినట్లు అనిపించింది.టీ కప్పులోని ఆవిర్లు,టీ సువాసనను గది అందా పరుచుకున్నట్లు ఆగిఆగి గాలిలో ప్రయాణించి ముక్కుకు తాకుతుంటే,కప్పు ఖాళీ చేసి పక్కన పెట్టేసాను.ఉదయం నుండి గాలికి అల్లల్లాడుతున్న ఆ బ్లూ మకమ్మల్ తెరపై ఏదో కదలిక,నా కళ్లు మళ్ళీ వెతుకుతున్నాయి.నిశ్చితార్ధం పేరుతో నగలన్నీ అలంకరించి,తీసుకొచ్చిన,శరీర ఛాయ ముందు ఆ నగల కాంతులు తగ్గిపోయినట్లు అనిపించే ఆ రూపాన్ని మళ్ళీ చూడాలనిపించింది.

"ఆ... ధశరధా...వెళ్లి వస్తామురా...మరి త్వరలోనే ఆరు నెలలలోపు ఏదైనా మంచి ముహూర్తంలో పెళ్ళి మాట్లాడుకుంటే సరిపోతుంది.ముహూర్తం ఖరారు చేసుకుంటే పెళ్ళి పనులు మొదలు పెట్టుకోవచ్చు"...అంటూ నాన్న ఆ పరదా చాటు నుండి బయటకు వచ్చారు.

"కాస్తంత భోం చేసి వెళ్ళొచ్చు కదా...?అన్నయ్య గారండీ...మళ్ళీ ఇల్లు చేరేసరికి లేటవుతుందేమో..అంది లక్ష్మిగారు మిస్సెస్ ఆఫ్ ధశరద రామయ్య."లేదమ్మా...గతికితే అతకదంటారు...కదా"...ముందు ముందు చేద్దాంలే ప్రస్తుతం వెళ్లనివ్వు చెల్లెమ్మా...మళ్ళీ

రేపు ఉదయం సమయానికెళ్లా వీడు ఆఫీసుకెళ్లాలిగా...లేటవుద్ది"..అంటూ అందరికి నమస్కారం పెట్టాడు నాన్న.

ఇంట్లో ఉన్న వాళ్లంతా వచ్చేశారు.కానీ నేను వెతుకుతున్న ఇందూ మాత్రం రాలేదేంటో..చూసి వెళ్దామన్న ఇందూ తప్ప అందరూ వచ్చేశారు.మొట్ట మొదటిసారిగా ఆఫీసులో పని చేయడమే దురదృష్టమేమో అనిపించింది.కానీ,తప్పదు కదా...అయినా మళ్లీ తనను చూడాలనీ ఆశ రెట్టింపవుతుందే కానీ తగ్గలేదు...అందరికీ నమస్కారం పెట్టి గడపదాటుతుంటే,వెలితిగా అనిపించింది.ముఖద్వారం దాటి వెళ్తున్న నన్ను,ఆ పక్కనున్న మల్లె పొదనుండి వీచే గాలి మరింత కవ్వించింది.చుట్టూ చూశాను...అయినా కనిపించలేదు.కారు ఎక్కి కూర్చున్నాను...అందరూ సెండాఫ్ చెప్పారు.కానీ,ఇంక తను మాత్రం కనిపించలేదు.ఇందు నుండి నాలా,కారు ఇంటి నుండి దూరమవుతుంది.కానీ...ఆ మల్లెపొద చాటున పింక్,గ్రీన్ లంగా-ఓణీలో అచ్చమైన తెలుగమ్మాయిలా,కనిపించింది.నన్ను గమనిస్తూ...సెండాఫ్ చెపినట్లు చేయి ఊపింది.ఆ ముగ్ధమనోహర రూపం నుండి కారు వేగంగా దూరమనసాగింది.

"ఏంట్రా...ఇందూ గానీ నచ్చలేదా?ఎందుకలా ఉన్నావు...?నాన్న నన్ను అడిగాడు.కారులో కూర్చోని ఉండగానే,"లేదు..అదేం కాదు.కాకుంటే పల్లెటూరు అమ్మాయి కదా...ఎలా ఉంటుందోననీ,మనసులో ఓ పక్కనున్న అనుమానం బయటపెట్టాను.

"ఓ మాట చెప్పనా..?అమ్మాయయైనా,అబ్బాయైనా...పెరిగిన వాతావరణం వారి మనస్తత్వాల మీద ప్రభావం చూపుతుంది,కాదను..కాకుంటే,పరిస్థితులకు తగినవిధంగా మారగలిగేవారు చాలా అరుదు.కానీ,నీకన్నా నాకు ఇందు గురించి చిన్నతనం నుండి నాకు తెలుసు.తన గురించి ఏ కంగారు అవసరం లేదు.యమ్మెస్సీ చేసి,ప్రస్తుతానికి ఇంటి వద్దే ఉంటుంది.సిటీ వాతావరణానికి తగినట్లు,మార్చుకోగలదు.నువ్వేమీ దిగులు పడకు..."అంటూ అలవాటు ప్రకారం మిస్సాలను దువ్వుతూ,నవ్వుతున్నాడు.ఆయనకు ఆయనే ప్రశంసించుకున్నపుడు ఇలా చేస్తారు.నిజం చెప్పాలంటే...నాకు భయం వేసింది.అలా మాట్లాడానంటే,మనసులో ఉన్న ఇష్టాన్ని నాన్న ముందు చెప్పాలంటే మాత్రం మనసులో అహం అడ్డుపడింది.ఇదే బహుశా పురిషాహంకారం అంటారు కాబోలు.సాంప్రదాయం పాటించే నాన్న గారు నా విషయంలో మటుకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు.అలాగనీ ఏ రోజు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని దుర్వినియోగం చేయలేదు.అమ్మ

నా చిన్నతనంలోనే అనారోగ్యం వల్ల చనిపోయినా,ఏ నాడు నాకు అమ్మ ఎలా ఉంటుందోననీ తలచుకోవలసిన పరిస్థితి కూడా నా విషయంలో నాన్న రానివ్వలేదు. చిన్నతనం నుండి అమ్మాయిలతో ఎలా మాట్లాడాలో ,ఏ విధంగా అర్థం చేసుకుంటారోననీ ఓ బెరుకు నాలో ఉండిపోయింది.ఏ సమయంలోనూ ఆ అవసరం రాలేదు.సిటి ఫాస్ట్ కల్చర్‌కి అలవాటు పడిన నా కొలిగ్స్‌తో ఏం మాట్లాడినా తేలిగ్గా తీసుకొనే స్వభావం వల్ల అక్కడ ఏ ఇబ్బందులు రాలేదు.

కానీ,ఇందూ విషయం అలా కాదు.అర్థగంట,ఆరుగంటల్లో కాదు...ఈ బంధం జీవితాంతం పెనవేసుకొనబోయేది వివాహం.

ఉన్నతమైన చదువులు,వ్యక్తిత్వాలు గల ఇద్దరు వ్యక్తులు కలిసి ఉంటారనే నమ్మకం లేని ఈ జనారణ్యంలో,సహనంతో సహజీవనం,ఫాస్ట్ కల్చర్‌కి అలవాటు లేని సాంప్రదాయక కుటుంబంలో పెరిగిన ఇందు...ఏ క్షణం ఎలా భయపడుతుందో...ఇలా బాధనే జీవితంలగా,క్షణ క్షణం భారంగా...అవుతుందేమోననీ నా భయం తప్పితే కలల రాణి కళ్ళ ముందే పూలబాట నుండి నా స్వప్నసౌధం చేరుతాననీ వస్తుంటే పెళ్ళి ముహూర్తం మరీ లేటయిందనీ,విసుగుపుట్టదా?నా కళ్ళు తన రూపాన్ని తమలో కరిగించుకోవా?

3

హృదయాకారంలో బంగారపు వర్ణంలో,ఎర్రని అక్షరాలు మెరుస్తూ,హొయలుపోతున్న "ఇందూ" అనే అక్షరాలు మిళమిళను చూస్తుంటే నన్ను మరింత మురిపిస్తాయి.ఆ హొయలొలికే ఆ అక్షరాలు చూస్తే అప్రయత్నంగా ఇందూ రూపం నా కళ్ల ముందు కదలాడింది.ఏదో ఉత్సాహం శరీరాన్నంత పాకినట్లయింది.ఫెక్సీ మీద నా కళ్ళు అంటించాలన్న ఆకర్షణగా ఉంది.దానికి పదిరెట్ల అందంద నా కళ్ళముందుకి రాబోతుందన్న ఉత్సాహం...గులాబిపువ్వు వర్ణంలో మెరిసిపోతున్న ,కొత్త కళ సంతరించుకున్న ఆ ఇంటి ముందు కొబ్బరాకులతో అల్లిన పెళ్ళి పందిరి వాటికమర్చిన అలంకరణలు ఇంటికి మరింత శోభను చేకూర్చాయి.ఇంటికి కొద్ది దూరంలో పెళ్లి మేళం ఎదురొచ్చింది.నూతన వస్త్రాలు,బెల్లం పానకం బిందెలతో,బంధువులతో సహా మాకు ఎదురొచ్చి రాబోయే శుభానికి నోరు తీపి చేస్తున్నట్లు ఆ నీళ్లకు తీయ్యని రుచినిచ్చినట్లు మన బంధం గట్టిపడాలనీ,కోరుకున్నట్లుంది.సాంప్రదాయం కాస్తంత అర్థం అవుతున్నా అంతా కొత్తగా వింతగా అనిపించింది.పరిచయం లేని వ్యక్తుల మధ్య బంధం వేసే మన సాంప్రదాయం,ఆప్యాయతలు ఎదురొచ్చిన అనుభూతి.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2223**

* * *